పేదల వైద్యానికి  అధిక ప్రాముఖ్యత

+ మంత్రి పద్మారావు గౌడ్ వెల్లడి + CMRF నిధుల పంపిణి

సికింద్రాబాద్, ఆగష్టు 22 : సికింద్రాబాద్ నియోజకవర్గం లో పేద ప్రజలకు ఉపకరించేలా ముఖ్య మంత్రి సహాయ నిధి (CMRF) సద్వినియోగం చేసుకున్నామని రాష్ట్ర మంత్రి పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ కు చెందిన 8 మంది రోగులకు cmrf పధకం లో భాగంగా రూ.13 లక్షల మేరకు విలువచేసే LOC పాత్రలను మంత్రి పద్మారావు గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన రెండున్నర వేల మందికి పైగా రోగులకు cmrf పధకంలో భాగంగా రూ. 27 కోట్లకు పైగా నిధులను అందించామని తెలిపారు. నిరుపేదలకు cmrf పధకాన్ని సద్వినియోగం చేశామని తెలిపారు. గడచిన 50 సంవత్సరాల్లో చేపట్టని అభివృది పనులను గత నాలుగేళ్ళ కాలంలో చేపట్టామని, cm కెసిఆర్ ప్రవేశ పెట్టిన పధకాలు ప్రజలకు ఉపకరిస్తున్నాయని పేర్కొన్నారు.